





Published by:

Mrs.Renuka Kasarabada

L-42 Diamond Dst.

Bangalore – 560 008

## స్వప్నజనితరాగం
## డా.ఏల్చూరివిజయరాఘవరావు

ప్రముఖవేణుగాన విద్వాంసులు, సంగీత దర్శకులు, కవి, కథా రచయిత ఐన శ్రీ ఏల్చూరి విజయరాఘవరావు గారి కథా, కవితా సంకలనం ఈ స్వప్నజనితరాగం. పేరు ఎంత భావుకతతో నిండి వుందో ఆయన కవితలూ , కథలూ కూడా అంత భావాత్మకంగా వున్నాయి. ఆంధ్రదేశంలోని బహుముఖ ప్రజ్ఞావంతులలో అంతర్జాతీయంగా కీర్తి గడించిన వారు శ్రీ విజయరాఘవరావు గారు. ఈ సంపుటిలో 8 కథలూ, పాతికకి పైగా కవితలూ ఉన్నాయి. వీరి కవితల్లో భావుకతతో పాటు, సామాజిక స్పృహకూడా నిండుగా కనిపిస్తుంది.

*సప్త సముద్రాలు దాటి, సాగరమథనం చేస్తూ*
*అందని మరీచికలు పంచిన అంధకారశూన్యంలో*
*తటిల్లతల దీప్తి చూపి, తనువు నిమిరి, సేదదీర్చు*
*నిశ్చల నిర్మల ప్రేమకు నిర్వచనం నాదేశం..*

అని ప్రారంభించి,

*తలుపులన్నీ తెరిచి*
*తనివితీర వెలుగుపంచు*
*తిమిరంతో సమరమే*
*తియ్యని జీవితానికి గురి*

అని నాందీప్రస్తావన కావించిన ఈ పుస్తకంలోని కథలు మనల్ని మరో లోకంలోకి తీసుకెళ్ళి మనుషుల మనస్తత్వాలకు నిలువుటద్దంగా నిలుస్తాయి..



Published by
Smt.VSS Hema
81 A / C, MLA Colony
Road# 12, Banjara Hills
Hyderabad – 500 034

## అతనితోటలో

## వి.ఎస్.ఎస్.హేమ

అతనితోటలో.. వి.ఎస్.ఎస్.హేమ గారి అందమైన కవితా సంపుటి. ముఖచిత్రం ఎంత ఆకర్షణీయంగా, వర్ణభరితంగా వుందో ఇందులోని కవితలుకూడా అంత అందంగానూ ఉన్నాయి. కవితాప్రియులకు ఈ సంపుటి ఒక తేట తేనియ విందు...

*'యవ్వన గ్రీష్మానికి వాసంతికనౌతాను*
*వెన్నెలను సేవించి, వింటినారిని సంధించి*
*పుట్టిన ప్రతిమొగ్గనూ మోహించి*
*యవ్వనామృతంతో నింపేస్తాను '*

అని ప్రకటించిన కవయిత్రి ప్రతి కవితలోనూ కొత్త భావాలను సృజించి, కొత్త అందాలను దర్శింపచేస్తారు. ప్రతి కవితకూ ఓ అందమైన చిత్రం జోడించబడడం ఒక ప్రత్యేకత. మధ్య మధ్యలో సందర్భోచితంగా ఠాగోర్, తిలక్, ప్రభృతుల కవితా చరణాల్ని పేర్కొని పుస్తకాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చి దిద్దిన హేమ గారి కవితా హృదయానికి పాఠకులు అభినందనలు తెలపకుండా ఉండలేరు.

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు , తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్య వలసిందిగా 'కౌముది' విజ్ఞప్తి చేస్తోంది.

Editor
KOUMUDI(Web Monthly)
4251 Escudo Ct
Dublin, CA 94568,USA